manisakshitelugudaliy@gmail.com

మణి సాక్షి

MANISAKSHI

నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు

ఎడిటర్ : తాండ్ర శంకర్ గౌడ్

జాతీయ తెలుగు | సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను

మండల రిపోర్టర్లు

నియోజకవర్గం రిపోర్టర్లు

జిల్లా స్టాప్ రిపోర్టర్లు

కావలెను సంప్రదించండి

83414 67971

సంపుటి : 02 , సంచిక : 365 శనివారం 01 - 08 - 2026 , పేజీలు : 4, వెల : రూ 2, పబ్లిషర్స్ : తెలంగాణ , ఆంధ్రప్రదేశ్

Published from : Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur ,Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem,

ఆప్త మిత్రుణ్ని కోల్పోయా..

పెద్ది సుదర్శన్ రెడ్డి మృతిపై కేసీఆర్ భావోద్వేగం





పెద్ది మృతిపై కేసీఆర్ తీవ్ర సంతాపం
ఉద్యమ సహచరుణ్ని కోల్పోయానని వ్యాఖ్య
పెద్ది కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా
తెలంగాణ ఉద్యమంలో పెద్ది సేవలను గుర్తుచేసిన కేసీఆర్
నర్సంపేటలో గులాబీ జెండా ఎగురవేసిన ధీరుడని ప్రశంస
బీఆర్ఎస్‌కు తీరని లోటని ఆవేదన

ఉద్యమ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతిపై బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. తానొక ఆప్త మిత్రుణ్ని, ఉద్యమ సహచరుడిని కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ది కుటుంబ సభ్యులకు, పార్టీ శ్రేణులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఎద్ది కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని కేసీఆర్ భరోసా ఇచ్చారు. పార్టీ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. పెద్దిని కాపాడేందుకు పార్టీ చేసిన ప్రయత్నాలు, వైద్యులు చేసిన కృషి ఫలించకపోవడం బాధాకరమని అన్నారు. ఈ పరిణామం తనకు తీవ్ర మనోవేదన కలిగించిందని పేర్కొన్నారు.తెలంగాణనే శ్వాసగా భావించి నీతి, నిజాయతీతో ప్రజా జీవితాన్ని కొనసాగించిన నాయకుడు పెద్ది సుదర్శన్‌రెడ్డి అని కేసీఆర్ కొనియాడారు. పోరాటాల గడ్డ ఉమ్మడి వరంగల్ జిల్లా నర్సంపేటలో బీఆర్ఎస్ జెండాను ఎగురవేసిన ధీరుడని చెప్పారు. ఉద్యమ కాలం



యువతపై బీజేపీ ఫోకస్.. జెన్-జీ కోసం కొత్త వ్యూహం..
నీట్-యూజీ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై విద్యార్థుల నిరసనలు దేశవ్యాప్తంగా పెద్దఎత్తున రాజకీయ చర్చకు దారి తీశాయి. ఈ నేపథ్యంలో బీజేపీ తన కమ్యూనికేషన్ వ్యూహాన్ని మార్చుకునేందుకు సిద్ధమవుతోంది.

న్యూఢిల్లీ: నీట్-యూజీ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై విద్యార్థుల నిరసనలు దేశవ్యాప్తంగా పెద్దఎత్తున రాజకీయ చర్చకు దారి తీశాయి. ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తన కమ్యూనికేషన్ వ్యూహాన్ని మార్చుకునేందుకు సిద్ధమవుతోంది. ముఖ్యంగా జెన్-జీ యువతతో నేరుగా అనుసంధానం కావడానికి కొత్త సోషల్ మీడియా వేదికలను వినియోగించే దిశగా పార్టీ అడుగులు వేస్తున్నట్లు బీజేపీ వర్గాలు తెలిపాయి. ఇప్పటివరకు ప్రధానంగా ఏకపక్ష సందేశాలకే పరిమితమైన ప్రచార విధానానికి బదులుగా.. ఇకపై యువతతో ద్విముఖ సంభాషణ (ఎశీ-ఝఎ జశీఎఎబఅఅఎఫ్అశీఅ)కు ప్రాధాన్యం ఇవ్వాలని బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. యువతతో తమ పార్టీకి ఉన్న కమ్యూనికేషన్ లోటును జెన్-జీ ఉద్యమం స్పష్టంగా బయటపెట్టిందని బీజేపీ నేతలు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుత తరం బాధ్యతాయుతమైన సమాధానాలు కోరుతోందని వారు విశ్లేషిస్తున్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా ఒక్కటే పరిష్కారం కాదని, వ్యవస్థలో సమూల మార్పులు అవసరమనే భావన యువతలో బలంగా ఉందని పార్టీ గుర్తించినట్లు తెలుస్తోంది.

సంప్రదాయ సోషల్ మీడియాకు పరిమిత ప్రభావం.. ఎక్స్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు జెన్-జీని సమర్థంగా చేరుకోవడంలో ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదని బీజేపీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇదే సమయంలో ప్రతిపక్ష పార్టీలు ఈ వేదికలను మరింత సమర్థంగా వినియోగిస్తూ యువతను ఆకర్షిస్తున్నాయని బీజేపీ భావిస్తోంది. దీంతో సోషల్ మీడియా వ్యూహంలో మార్పులు తప్పనిసరి అయ్యాయని నేతలు చెబుతున్నారు.

ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్, రెడ్డిట్‌పై దృష్టి.. ఈ నేపథ్యంలో యువత ఎక్కువగా వినియోగించే ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్, రెడ్డిట్ మాధ్యమాల్లో పార్టీని బలోపేతం చేయాలని బీజేపీ యోచిస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా యువకులతో కూడిన సోషల్ మీడియా బృందాలను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఇలాంటి బృందాలు

అక్రమ సంబంధాలపై పోలీసులకు సజ్జనార్ హెచ్చరిక



పోలీసులు హద్దులు దాటితే ఉక్కుపాదం మోపుతామన్న సజ్జనార్
ట్రైనీ ఐపీఎస్ కృష్ణారెడ్డిపై విచారణ కొనసాగుతుందని వెల్లడి
ఏ స్థాయి అధికారి అయినా తప్పు చేసినట్టు తేలితే చర్యలు తప్పవని హెచ్చరిక

ఎఫ్ఐఆర్ రద్దు చేయాలని హైకోర్టును

ఆశ్రయించిన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు



లైంగిక వేధింపుల ఆరోపణలతో రేగా కాంతారావుపై కేసు
పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనను వేధించారంటూ యువతి ఫిర్యాదు
తన ప్రతిష్టను దిగజార్చేందుకు జరుగుతున్న కుట్ర అన్న రేగా



నకిలీ నంబర్ ప్లేట్లపై ట్రాఫిక్ పోలీసుల ఉక్కుపాదం..
క్రిమినల్ కేసులు నమోదు
నగరంలో వాహనాల నకిలీ నంబర్ ప్లేట్లపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. గత వారం రోజులుగా పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు.

హైదరాబాద్, జులై 31: నగరంలో వాహనాల నకిలీ నంబర్ ప్లేట్లపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. గత వారం రోజులుగా పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో నకిలీ నంబర్ ప్లేట్లు వినియోగిస్తున్న ఆరుగురిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. సుల్తాన్‌బజార్, మెహదీపట్నం, బహదూర్‌పురాతోపాటు పెద్దపల్లి, మేడిపల్లి, కట్టంగూర్ ప్రాంతాల్లో ఈ కేసులు నమోదు చేశారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన పలు వాహనాలను పోలీసులు సీజ్ చేశారు.ప్రభుత్వం ఆమోదించిన హెచ్ఎస్ఆర్‌పీ (ఎూఛా) నంబర్ ప్లేట్లు మాత్రమే చెల్లుబాటు అవుతాయని ఈ సందర్భంగా పోలీసులు సూచించారు. ఎూఛా కాకుండా ఇతర నంబర్ ప్లేట్లు వాడితే మాత్రం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వాహనదారులను హెచ్చరించారు. నంబర్ ప్లేట్లపై స్టిక్కర్లు, డిజైన్లుతోపాటు అంకెల మార్చడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.నకిలీ నంబర్ ప్లేట్లు వాడితే వాహనం సీజ్‌తో పాటు క్రిమినల్ కేసు నమోదు చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. చలానాల నుంచి తప్పించుకునేందుకు కొంతమంది వాహనదారులు

తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణ..

మరోసారి గడువు పొడిగింపు



మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

ఆప్త మిత్రుణ్ని కోల్పోయా.. పెద్ది సుదర్శన్ రెడ్డి మృతిపై కేసీఆర్ భావోద్వేగం

ఉద్యమ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతిపై బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. తానొక ఆప్త మిత్రుణ్ని, ఉద్యమ సహచరుడిని కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ది కుటుంబ సభ్యులకు, పార్టీ శ్రేణులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఎద్ది కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని కేసీఆర్ భరోసా ఇచ్చారు. పార్టీ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. పెద్దిని కాపాడేందుకు పార్టీ చేసిన ప్రయత్నాలు, వైద్యులు చేసిన కృషి ఫలించకపోవడం బాధాకరమని అన్నారు. ఈ పరిణామం తనకు తీవ్ర మనోవేదన కలిగించిందని పేర్కొన్నారు.తెలంగాణనే శ్వాసగా భావించి నీతి, నిజాయతీతో ప్రజా జీవితాన్ని కొనసాగించిన నాయకుడు పెద్ది సుదర్శన్‌రెడ్డి అని కేసీఆర్ కొనియాడారు. పోరాటాల గడ్డ ఉమ్మడి వరంగల్ జిల్లా నర్సంపేటలో బీఆర్ఎస్ జెండాను ఎగురవేసిన ధీరుడని చెప్పారు. ఉద్యమ కాలం నుంచి చివరి శ్వాస వరకు గులాబీ జెండా నీడలోనే ఆయన రాజకీయ ప్రస్థానం సాగిందని గుర్తు చేశారు.ఉద్యమంలోనూ, నియోజకవర్గ అభివృద్ధిలోనూ పెద్ది తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని కేసీఆర్ అన్నారు. పార్టీపట్ల అత్యంత విధేయతతో పనిచేసిన నాయకుడిగా ఆయన్ను అభివర్ణించారు. సుదర్శన్‌రెడ్డి మరణం బీఆర్ఎస్‌కు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.

అక్రమ సంబంధాలపై పోలీసులకు సజ్జనార్ హెచ్చరిక

పోలీసులు హద్దులు దాటితే ఉక్కుపాదం మోపుతామన్న సజ్జనార్ ట్రైనీ ఐపీఎస్ కృష్ణారెడ్డిపై విచారణ కొనసాగుతుందని వెల్లడి
ఏ స్థాయి అధికారి అయినా తప్పు చేసినట్టు తేలితే చర్యలు తప్పవని హెచ్చరికపోలీస్ శాఖ అంతర్గత క్రమశిక్షణ, పోలీస్ ప్రతిష్ఠ విషయంలో హైదరాబాద్ సీపీ సజ్జనార్ కఠిన వ్యాఖ్యలు చేశారు. ఓల్డ్ సిటీలోని సింహవాహిని మహంకాళి అమ్మవారి శిఖర పూజలో పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇటీవల చోటుచేసుకున్న వరుస వివాదాలపై స్పందిస్తూ, విధి నిర్వహణలో గానీ, వ్యక్తిగత ప్రవర్తనలో గానీ హద్దులు దాటే అధికారులపై ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు.
ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డిపై వచ్చిన ఆరోపణల కేసు విచారణ పూర్తిగా నిష్పాక్షికంగా కొనసాగుతుందని, ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గేది లేదని సజ్జనార్ తెలిపారు. ఏ స్థాయి అధికారి అయినా అక్రమ సంబంధాలు, వేధింపులకు పాల్పడినట్లు తేలితే డిపార్ట్‌మెంట్ తరఫున కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే జూబ్లీహిల్స్, మలక్‌పేట్, దోమలగూడ ఠాణాల పరిధిలోని ఘటనలు, ట్రైనీ ఐపీఎస్ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులను సస్పెండ్ చేశామని గుర్తుచేశారు.ఎస్బీ (స్పెషల్ బ్రాంచ్) ద్వారా నిఘా ఉంచి, వివాదాస్పద పోలీసుల వివరాలు సేకరిస్తున్నామని సజ్జనార్ తెలిపారు. పోలీస్ శ్రేణులు తమ ప్రాముఖ్యతను గుర్తుంచుకోవాలని, యూనిఫాం చాటున అనాలోచిత చర్యలకు పాల్పడితే సహించేది లేదన్నారు. బాధితులకు న్యాయం అందించడమే పోలీస్ వ్యవస్థ ప్రాథమిక కర్తవ్యమని, కొందరు వ్యక్తుల వల్ల మొత్తం శాఖకు మచ్చ రాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

యువతపై బీజేపీ ఫోకస్.. జెన్-జీ కోసం కొత్త వ్యూహం..

ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్, రెడ్డిట్‌పై దృష్టి.. ఈ నేపథ్యంలో యువత ఎక్కువగా వినియోగించే ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్, రెడ్డిట్ మాధ్యమాల్లో పార్టీని బలోపేతం చేయాలని బీజేపీ యోచిస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా యువకులతో కూడిన సోషల్ మీడియా బృందాలను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఇలాంటి బృందాలు ఉంటే ప్రభుత్వ విధానాలు, పార్టీ సందేశాలను యువతకు వారి భాషలో, వారికి నచ్చే శైలిలో చేరవేయవచ్చని బీజేపీ నాయకత్వం భావిస్తోంది. యువతతో సమర్థవంతంగా మాట్లాడాలంటే యువతే ప్రధాన పాత్ర పోషించాలని, పెద్దలు కూడా వారితో మాట్లాడేటప్పుడు వారి శైలినే అనుసరించాల్సి ఉంటుందని పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు.
మోదీ సోషల్ మీడియా శైలే ఆదర్శం.. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యవహరించిన తీరును పార్టీ ఉదాహరణగా చూపుతోంది. విద్యార్థుల ఆందోళనల సమయంలో ప్రధాని సెల్ఫీ వీడియోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేయడం యువతను దృష్టిలో పెట్టుకుని తీసుకున్న నిర్ణయమని పార్టీ నేతలు చెబుతున్నారు. యువత ఎక్కువ యాక్టివ్‌గా ఉండే సమయాన్ని, వారికి చేరువైన మాధ్యమాన్ని ఎంపిక చేసుకోవడం ద్వారా వారితో మమేకమయ్యే ప్రయత్నం చేశారని పేర్కొంటున్నారు. అంతేకాకుండా, కేంద్ర మంత్రులు కూడా ఇన్‌స్టాగ్రామ్‌లో మరింత చురుకుగా ఉండాలని, ప్రజలతో ఇంటరాక్టివ్‌గా వ్యవహరించాలని కేబినెట్ సమావేశంలో ప్రధాని సూచించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.
కొత్త తరానికి చేరవేయడంపై దృష్టి..ఇటీవల జరిగిన ఎన్డీయే ఎంపీల సమావేశంలో భారతదేశం వివిధ దేశాలతో కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల(ఖీూాం)పై కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. యూపీఏ ప్రభుత్వ కాలంతో పోలిస్తే మోదీ ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాల వల్ల కలిగే ప్రయోజనాలను, చైనాతో పోలికలను, రాష్ట్రాల వారీగా లాభాలను వివరించారు. ఈ తరహా అంశాలను కేవలం గణాంకాల రూపంలో కాకుండా ఇన్‌స్టా రీల్స్, చిన్న వీడియోలు, గ్రాఫిక్స్, ప్లకార్డుల ద్వారా సులభంగా అర్థమయ్యే విధంగా యువతకు చేరవేయాలని పార్టీ ఆలోచిస్తోంది. ప్రభుత్వ విజయాలను ఆకర్షణీయమైన రూపంలో ప్రజెంట్ చేయడం ద్వారా యువతను మరింతగా ఆకట్టుకోవచ్చని భావిస్తోంది.
నీట్ వివాదం ఇచ్చిన గుణపాఠం..నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంలో రీ-ఎగ్జామినేషన్ విజయవంతంగా నిర్వహించిన తర్వాత వివాదం తగ్గిపోతుందని భావించినప్పటికీ, అది జరగలేదని బీజేపీ నేతలు విశ్లేషిస్తున్నారు. దీనికి ప్రధాన కారణం ప్రభుత్వ చర్యలను విద్యార్థులకు సమర్థవంతంగా వివరించలేకపోవడమేనని వారు అంచనా వేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా జెన్-జీతో నిరంతర, పారదర్శక, వేగవంతమైన కమ్యూనికేషన్ వ్యవస్థను రూపొందించేందుకు బీజేపీ కసరత్తు ప్రారంభించినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

కేంద్రీయ విద్యాలయం లో బాలవాటిక-1 (నర్సరీ)నుంచి ఐదవ తరగతి వరకు ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానం

- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్...

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి ఆగస్టు 01:జగిత్యాల జిల్లా ధరూర్ క్యాంప్‌లోని పాత ఎస్పీ కార్యాలయ భవనంలో తాత్కాలిక ప్రాంగణంలో నిర్వహిస్తున్న కేంద్రీయ విద్యాలయం 2026-27 విద్యా సంవత్సరానికి బాలవాటిక-1 (నర్సరీ)నుంచి ఐదవ తరగతి వరకు ప్రవేశాల కోసం ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హత కలిగిన విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పిల్లలను కేంద్రీయ విద్యాలయంలో చేర్పించేందుకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు.దరఖాస్తుల స్వీకరణ ఆగస్టు 1, 2026 నుంచి ప్రారంభమై ఆగస్టు 14, 2026 వరకు కొనసాగుతుందని, ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 2.40 గంటల వరకు దరఖాస్తులను స్వీకరిస్తారని తెలిపారు.
దరఖాస్తులను పూర్తిగా పూరించి, అవసరమైన ధ్రువపత్రాలతో కలిసి కేంద్రీయ విద్యాలయం చెల్గల్, తాత్కాలిక క్యాంపస్, పాత ఎస్పీ కార్యాలయ భవనం, ధరూర్ క్యాంప్, జగిత్యాల చిరునామాలో సమర్పించాలని సూచించారు. ప్రవేశాలు బాలవాటిక-1, బాలవాటిక-2, బాలవాటిక-3, ఒకటవ తరగతి, రెండవ తరగతి, మూడవ తరగతి,నాల్గవ తరగతి , ఐదవ తరగతుల్లో ఖాళీలకు మాత్రమే నిర్వహించబడతాయని తెలిపారు. ప్రవేశాలకు కె వి ఎస్ ప్రవేశ మార్గదర్శకాలు--2026-27లో నిర్దేశించిన వయోపరిమితి, నిబంధనలు వర్తిస్తాయని పేర్కొన్నారు.దరఖాస్తుతో పాటు విద్యార్థి జనన ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం (వర్తిస్తే), రేషన్ కార్డు/బీపీఎల్/ఆదాయ ధృవీకరణ పత్రం (వర్తిస్తే), రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సేవా ధృవీకరణ పత్రం/బదిలీ వివరాలు, అలాగే కె వి ఎస్ ప్రవేశ మార్గదర్శకాల ప్రకారం అవసరమైన ఇతర పత్రాలను తప్పనిసరిగా సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.ప్రవేశాలు కేంద్రీయ విద్యాలయ సంస్థ (కె వి ఎస్) ప్రవేశ మార్గదర్శకాలు--2026-27కు అనుగుణంగా మాత్రమే నిర్వహించబడతాయని, పూర్తి వివరాల కోసం కేంద్రీయ విద్యాలయాన్ని లేదా కె వి ఎస్. మార్గదర్శకాలను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

నకిలీ నంబర్ ప్లేట్లపై ట్రాఫిక్ పోలీసుల ఉక్కుపాదం.. క్రిమినల్ కేసులు నమోదు

నగరంలో వాహనాల నకిలీ నంబర్ ప్లేట్లపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. గత వారం రోజులుగా పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు.హైదరాబాద్, జులై 31: నగరంలో వాహనాల నకిలీ నంబర్ ప్లేట్లపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. గత వారం రోజులుగా పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో నకిలీ నంబర్ ప్లేట్లు వినియోగిస్తున్న ఆరుగురిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. సుల్తాన్‌బజార్, మెహదీపట్నం, బహదూర్‌పురాతోపాటు పెద్దపల్లి, మేడిపల్లి, కట్టంగూర్ ప్రాంతాల్లో ఈ కేసులు నమోదు చేశారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన పలు వాహనాలను పోలీసులు సీజ్ చేశారు.ప్రభుత్వం ఆమోదించిన హెచ్ఎస్ఆర్పీ (ఖూాా) నంబర్ ప్లేట్లు మాత్రమే చెల్లుబాటు అవుతాయని ఈ సందర్భంగా పోలీసులు సూచించారు. ఖూాా కాకుండా ఇతర నంబర్ ప్లేట్లు వాడితే మాత్రం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వాహనదారులను హెచ్చరించారు. నంబర్ ప్లేట్లపై స్టిక్కర్లు, డిజైన్లుతోపాటు అంకెల మార్చడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.నకిలీ నంబర్ ప్లేట్లు వాడితే వాహనం సీజ్‌తో పాటు క్రిమినల్ కేసు నమోదు చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. చలానాల నుంచి తప్పించుకునేందుకు కొంతమంది వాహనదారులు నంబర్ ప్లేట్లు మారుస్తున్నారని ట్రాఫిక్ పోలీసులు తనిఖీల్లో గుర్తించారు. ఈ నేపథ్యంలో 'జీరో టాలరెన్స్' విధానంతో ముందుకు వెళ్తున్నట్లు ఈ సందర్భంగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు.



తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణ.. మరోసారి గడువు పొడిగింపు

ఆగస్టు 10 వరకు ఇంటింటి పరిశీలనకు అవకాశం.హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో నెమ్మదిగా సాగుతున్న సర్వే
రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 77 శాతం ప్రక్రియ పూర్తి తెలంగాణలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఇంటింటి పరిశీలన గడువును భారత ఎన్నికల సంఘం (ఈసీ) మరోసారి పొడిగించింది. వాస్తవానికి ఆగస్టు 3తో ముగియాల్సిన ఈ గడువును ఆగస్టు 10 వరకు పొడిగిస్తూ శుక్రవారం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 77.12 శాతం సర్వే పూర్తయినట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. అయితే, హైదరాబాద్ (56.31 శాతం), రంగారెడ్డి (63.43 శాతం), మేడ్చల్-మల్కాజ్‌గిరి (61.37 శాతం) వంటి కీలక జిల్లాల్లో ఈ ప్రక్రియ మందకొడిగా సాగుతుండటంతో గడువును పెంచాల్సి వచ్చింది. ఈ సర్వేలో భాగంగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి, ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో సరిచూస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ఓటర్లను నిర్ధారించడం, నకిలీ ఓట్లను గుర్తించడం, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి పేర్లను జాబితా నుంచి తొలగించడం, అర్హులైన కొత్త ఓటర్లను చేర్చడం వంటి పనులను చేపడుతున్నారు. ఓటర్ల జాబితా సవరణకు తొలుత జూలై 24ను తేదీ గడువుగా నిర్ణయించగా, దానిని ఆగస్టు 3కు పొడిగించారు. తాజాగా మరో వారం గడువు పెంచుతూ ఆగస్టు 10 వరకు అవకాశం కల్పించారు.

ఎఫ్ఐఆర్ రద్దు చేయాలని హైకోర్టును ఆశ్రయించిన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

లైంగిక వేధింపుల ఆరోపణలతో రేగా కాంతారావుపై కేసు పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనను వేధించారంటూ యువతి ఫిర్యాదు
తన ప్రతిష్టను దిగజార్చేందుకు జరుగుతున్న కుట్ర అన్న రేగా తనపై నమోదైన లైంగిక వేధింపుల కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ నేత, పినపాక మాజీ శాసనసభ్యుడు రేగా కాంతారావు న్యాయపోరాటానికి దిగారు. పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను రద్దు (క్వాష్) చేయాలని కోరుతూ ఆయన తెలంగాణ హైకోర్టు ఆశ్రయించారు. ఈ క్వాష్ పిటిషన్‌పై నేడు హైకోర్టు విచారణ జరపనుంది.
యూట్యూబ్ ఇంటర్వ్యూ సాకుతో ఫ్లాట్‌కు పిలిపించి, ఆపై పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనను వేధించారంటూ ఈ నెల 26న ఓ యువతి పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. బాధితురాలి ఆరోపణల ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేయగా... ఈ వ్యవహారంపై రేగా కాంతారావు ఘాటుగా స్పందించారుతనపై వచ్చిన ఆరోపణలన్నీ పూర్తిగా కల్పితాలని, కేవలం రాజకీయ ప్రతీకారంతోనే తన ప్రతిష్ఠను దిగజార్చేందుకు ఈ కుట్ర పన్నారని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. రాజకీయ దురుద్దేశంతో బనాయించిన ఈ కేసు నుంచి తనకు ఉపశమనం కలిగించాలని ఆయన కోర్టును అభ్యర్థించారు. నేటి విచారణలో న్యాయస్థానం ఏ నిర్ణయం తీసుకోబోతోందనేది తీవ్ర ఉత్కంఠగా మారింది.

దేశ సరిహద్దు జిల్లాల బ్యాంకులకు ఆర్‌బీఐ కీలక ఆదేశాలు

సరిహద్దు జిల్లాల్లోని బ్యాంకులకు ఆర్‌బీఐ కొత్త మార్గదర్శకాలు
దొంగ నోట్ల గుర్తింపునకు సార్టింగ్ మెషీన్లు తప్పనిసరి
నకిలీ నోట్లను గుర్తించడంపై సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని ఆదేశం
అక్టోబర్ 31లోగా క్యాష్ సిబ్బందికి శిక్షణ పూర్తి చేయాలని గడువు
దొంగ నోటు ఇస్తే కస్టమర్‌కు రసీదు ఇవ్వాలని స్పష్టం

దేశంలో నకిలీ కరెన్సీ చలామణిని అరికట్టేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) మరో కీలక నిర్ణయం తీసుకుంది. పొరుగు దేశాలతో సరిహద్దులు పంచుకుంటున్న జిల్లాల్లోని అన్ని బ్యాంకు శాఖల్లో నోట్ల ప్రామాణికతను పరిశీలించే (అథెంటికేషన్), వేరుచేసే (సార్టింగ్) యంత్రాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. నకిలీ నోట్లను గుర్తించడంలో కొన్ని బ్యాంకుల పనితీరు సంతృప్తికరంగా లేదని గమనించిన ఆర్‌బీఐ, ఈ మేరకు నూతన సర్క్యులర్‌ను విడుదల చేసింది.బ్యాంకులకు వచ్చే ప్రతి నోటు ప్రామాణికతను యంత్రాల ద్వారా విధిగా నిర్ధారించుకోవాలని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. ఒకవేళ నకిలీ నోటును గుర్తిస్తే, దాన్ని వెంటనే స్వాధీనం చేసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగదారుడికి తిరిగి ఇవ్వకూడదని లేదా బ్యాంకులోనే ధ్వంసం చేయకూడదని తేల్చిచెప్పింది. గుర్తించిన నకిలీ నోట్ల వివరాలను నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా సంబంధిత అధికారులకు నివేదించాలని సూచించింది.ఈ నిబంధనల అమలులో భాగంగా, బ్యాంకుల్లో నగదు లావాదేవీలు నిర్వహించే ప్రతి ఉద్యోగికి అసలు నోట్ల భద్రతా ఫీచర్లపై సమగ్ర శిక్షణ ఇవ్వాలని ఆర్‌బీఐ ఆదేశించింది. ఈ శిక్షణ ప్రక్రియను 2026 అక్టోబర్ 31 నాటికి పూర్తి చేయాలని గడువు విధించింది. నకిలీ నోట్లపై నిఘా ఉంచేందుకు ఏర్పాటు చేసిన 'ఫోర్జ్డ్ నోట్ విజిలెన్స్' (ఎఫ్ఎన్‌వీ) సెల్స్ ద్వారా డేటాను విశ్లేషించి, నకిలీ కరెన్సీ ఎక్కువగా చలామణి అవుతున్న ప్రాంతాలను (హాట్‌స్పాట్‌లు) గుర్తించాలని పేర్కొంది.బ్యాంకులో ఎవరైనా నకిలీ నోటు అందజేస్తే, దానిపై స్టాంప్ వేసి, సదరు వ్యక్తికి నిర్దేశిత నమూనాలో రసీదు ఇవ్వాలని ఆర్‌బీఐ తెలిపింది. ఈ ప్రక్రియకు సంబంధించిన సమాచారాన్ని బ్యాంకు శాఖల్లో వినియోగదారులకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని ఆదేశించింది. ఈ పటిష్ట చర్యల ద్వారా నకిలీ కరెన్సీని గుర్తించి, నివేదించే వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆర్‌బీఐ లక్ష్యంగా పెట్టుకుంది.



మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

- పాత విధానంలోనే ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేయాలి
- ఆర్డీవోకు బీసీ యువజన సంఘం వినతి.....

కోరుట్ల ఆర్ సి ఇంచార్జ్ (మణి సాక్షి)న్యూస్ ఆగస్టు 01:

విద్యార్థుల ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయడంతో పాటు, పాత విధానంలోనే ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగించాలని కోరుతూ బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో కోరుట్ల ఆర్డీవో ఎల్. జీవాకర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, నిరుద్యోగ జేఏసీ అధ్యక్షులు నీలం వెంకటేష్ సంయుక్త పిలుపు మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి షికారి గోపికృష్ణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యను జిల్లా, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి



తీసుకెళ్లి విద్యార్థులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోను కోరారు.14 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రూ.8,000 కోట్ల ఫీజు బకాయిలను యుద్ధప్రాతిపదికన విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పాత విధానంలోనే ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగించాలని, కొత్త విధానాలతో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చూడాలని అన్నారు.విద్యార్థుల హక్కు విద్య -- ఫీజు రీయింబర్స్‌మెంట్ మా హక్కు" అని నినదిస్తూ, విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడకుండా తక్షణమే బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్ సీనియర్ నాయకులు నిమ్మల రంజిత్ కుమార్, సురేందర్, పట్టణ అధ్యక్షులు ఏనుగందుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సి సి రోడ్డు ని ప్రారంభం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు....

మెట్ పల్లి రూరల్ (మణి సాక్షి) ఆగస్టు 01:

మెట్ పల్లి మండలం బండలింగాపూర్ గ్రామంలో మహాలక్ష్మి అమ్మవారి బోనాల సందర్భంగా అమ్మవారి ఆలయశీ లో ప్రత్యేక పూజలు చేసి అనంతరం ఇటీవల మహాలక్ష్మి అమ్మవారి ఆలయంకి వెళ్లే దారికి సి సి రోడ్డు మంజూరు చేయగా పని పూర్తి అవ్వడం తో ఈ రోజు జజ రోడ్డు ని ప్రారంభం చేసిన తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు.వీరితో పాటు మెట్ పల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండలింగాపూర్ గ్రామ సర్పంచ్. ఉప సర్పంచ్. వార్డ్ సభ్యులు. కాంగ్రెస్ పార్టీ లో వివిధ హోదాలో వున్నా నాయకులు వున్నారు.



3వ వార్డులో ముమ్మరంగా డ్రెయినేజీ, సీసీ రోడ్ల మరమ్మత్తులు

- కౌన్సిలర్ బత్తుల నరేష్ ఆదేశాలతో రంగంలోకి దిగిన మున్సిపల్ సిబ్బంది..

మెట్‌పల్లి (మణి సాక్షి) న్యూస్ ఆగస్టు 01:

మెట్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు ప్రజ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మున్సిపల్ సిబ్బంది రంగంలోకి దిగారు. స్థానిక 3వ వార్డ్ కౌన్సిలర్ బత్తుల నరేష్ ప్రత్యేక ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు, సిబ్బంది శుక్రవారం వార్డులో పలు చోట్ల అత్యవసర మరమ్మత్తు చర్యలను చేపట్టారు. వార్డులోని ప్రధాన వీధులు, డ్రెయినేజీ వ్యవస్థ, రహదారులపై ఏర్పడిన సమస్యలను గుర్తించి, ప్రజా అవసరాలకు ఇబ్బంది కలగకుండా తక్షణమే మరమ్మతులు పూర్తి చేయించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బత్తుల నరేష్ మాట్లాడుతూ వార్డు ప్రజల సంక్షేమం, పరిసరాల పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. వార్డులో ఎక్కడైనా డ్రెయినేజీ లీకేజీలు, సీసీ రోడ్ల దెబ్బతినడం లేదా ఇతర సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కాలనీవాసులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతరం అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వార్డు ముఖ్య నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



స్కూల్ సందర్శించిన మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ కమిషనర్..

మెట్ పల్లి (మణి సాక్షి) న్యూస్ ఆగస్టు 01:

మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మున్సిపల్ కమిషనర్. డి శ్రీనివాస్ గౌడ్ కలిసి నిన్నటి భారీ వర్షాలకు 11 వ వార్డు ప్రైమరీ స్కూల్లో వర్షపు నీరు వచ్చినందున 22వ వార్డులో ప్రైమరీ స్కూల్ లో స్లాబ్ నుండి వర్షపు నీరు కారుచున్నందున రిపేర్ చేయడానికి పరిశీలించడం జరిగింది . మూడో వార్డులో వర్షానికి ఇల్లు కూలినందున పరిశీలించడం జరిగింది చైర్మన్ మాట్లాడుతూ 11వ వార్డు ప్రైమరీ స్కూల్లో వర్షపు నీరు చేరినందున జెసిబి ద్వారా కచ్చా కాలువ తవ్వించి మోటార్ల ద్వారా వర్షపు నీటిని బయటకు పంపడం జరుగుతుందని తెలిపినారు. 22 వ వార్డులో స్లాబ్ నుండి వర్షం నీరు వచ్చుచున్నందున రిపేర్ చేయించడానికి పరిశీలించడం జరిగింది . మూడో వార్డులో వర్షం వలన ఇల్లు కూలిపోవడం వలన ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని తెలిపినారు ఈరోజు డ్రై డే పురస్కరించుకొని 22వ వార్డులో కూలర్ల లో ఉన్న నీటిని తొలగించి కూలరు బోర్ల పెట్టించడం జరిగింది ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ కౌన్సిలర్ రెబ్బెన్ మహేష్ బత్తుల నరేష్ అంగిడి పురుషోత్తం సానిటరీ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ ముజీబ్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు

ప్రజల భద్రతకు శ్రమించిన వారి సేవలు స్ఫూర్తిదాయకం

- రిటైర్ పోలీసు అధికారులకు ఎస్పీ ఘన సన్మానం..

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి ఆగస్టు 01

: పోలీసు శాఖలో సుదీర్ఘ సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన అధికారులను జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఘనంగా సన్మానించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఈ ప్రత్యేక కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఏఎస్ఐలు బి. ఆనందం, ఎమ్. శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ జి. రవిలకు ఎస్పీ శాలువా కప్పి, జ్ఞాపికలు, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. అనంతరం వారిని పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో వీడ్కోలు పలికారు. రిటైర్మెంట్ అనేది సేవలకు ముగింపు కాదని, జీవితంలో కొత్త అధ్యాయానికి నాంది అని ఎస్పీ అన్నారు. ప్రజల భద్రత కోసం అహర్నిశలు శ్రమించిన వారి సేవలు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ , ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, ఆరిఫ్ అలీ ఖాన్, ఎస్.ఐ శ్రీకాంత్ తో పాటు సిబ్బంది, రిటైర్డ్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





అకాల వర్షాలకు కూలిన రేచపల్లి చారిత్రక గడి

స్థల పరిశీలన చేసిన సర్పంచ్ బాస మహేష్ తక్షణ చర్యలకు ఆదేశం..

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి ఆగస్టు 01:

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంలోని ప్రసిద్ధ చారిత్రక గడి నిర్మాణం మూడు రోజులుగా కురిసిన అకాల భారీ వర్షాలకు కొంత భాగం కూలిపోయింది. వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ గడి గ్రామానికి గుర్తింపుగా నిలిచింది.సమాచారం తెలుసుకున్న వెంటనే గ్రామ సర్పంచ్ లిబాస మహేష్‌లిపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులతో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కూలిన ప్రాంతాన్ని చూసి సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గడి మరింత దెబ్బతినకుండా వెంటనే రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. చారిత్రక వారసత్వానికి ప్రతీక అయిన ఈ నిర్మాణాన్ని పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకునేందుకు సంబంధిత శాఖల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తామని తెలిపారు.గ్రామ ప్రజలు గడి పరిసరాల్లో అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లవద్దని సర్పంచ్ కోరారు. దీన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యతని సర్పంచ్ మహేష్ అన్నారు.



స్థంభం పెల్లి పెద్దచెరువుకు ఎలాంటి ముప్పు లేదు

- చెరువును పరిశీలించిన కలెక్టర్...

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి,01

జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలంలో జూలై 29న 17.5 సెంటి మీటర్ల భారీ వర్షపాతం నమోదవడంతో స్థంబంపల్లి గ్రామ పరిధిలోని పెద్దచెరువుకు అధిక వరద ప్రవాహం చేరింది. చెరువు తూముకు ఆనుకుని గతంలో ఏర్పడిన సింక్‌హోల్ ప్రాంతంలో పరిస్థితిని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ శుక్రవారం పర్యవేక్షించారు.

భారీ వరదల నేపథ్యంలో సాండ్‌బ్యాగ్స్ దెబ్బతిని చెరువు కట్టకు నష్టం జరిగే అవకాశం ఉన్నందున రైతులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పెద్దచెరువును సందర్శించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. అధికారుల నుండి వివరాలు తెలుసుకొని, చెరువు భద్రతకు అవసరమైన అన్ని జాగ్రత్తలు కొనసాగించాలని సూచించారు.వర్షాలు తగ్గుముఖం పట్టడంతో పాటు, జూలై 31 నాటికి చెరువుకు వస్తున్న వరద ప్రవాహం కూడా పూర్తిగా తగ్గింది. అధికారులు



చేపట్టిన నిరంతర పర్యవేక్షణ ఫలితంగా గతంలో ఏర్పాటు చేసిన సాండ్‌బ్యాగ్స్ ఎటువంటి నష్టం లేకుండా యథాతథంగా ఉన్నాయి. ప్రస్తుతం చెరువు కట్ట, తూముకు ఎలాంటి ముప్పు లేదని స్పష్టం చేశారు.అయితే, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత రక్షణ చర్యలు చేపట్టేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కోరండ్లపల్లె, అక్షయిపల్లె రోడ్డును అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడివో, డీఈఈ, ఏఈఈ, వర్క్ ఇన్‌స్పెక్టర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

మణి సాక్షి
MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

హైడ్రా నుంచి రంగనాథ్‌ను వెంటనే బదిలీ చేయండి: హైకోర్టు తాజా ఉత్తర్వులు

లోతుకుంట భూముల వివాదంలో కోర్టు ఆదేశాలను ఉల్లంఘించారని ఆగ్రహం
వివాదాస్పద స్థలంలోకి సిబ్బందితో వెళ్లడం చట్టవిరుద్ధమని స్పష్టం
వ్యక్తుల ఆధిపత్యం పెరిగితే ప్రజాస్వామ్యానికి ప్రమాదమని వ్యాఖ్య

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు ఇటీవల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడం తెలిసిందే. న్యాయస్థానం ఆదేశాలను ఉల్లంఘించినందుకు గాను, ఆయన్ను తక్షణమే ఆ పదవి నుంచి బదిలీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. తాజాగా, రంగనాథ్ స్థానంలో మరొక అధికారిని నియమించాలని నేడు ఉత్తర్వులు జారీ చేసింది.

లోతుకుంట భూముల వ్యవహారంలో హైడ్రాకు, శాంత శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి మధ్య కొంతకాలంగా వివాదం నడుస్తోంది. ఈ కేసులో గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను రంగనాథ్ స్పష్టంగా ఉల్లంఘించారని న్యాయస్థానం తన తీర్పులో పేర్కొంది. వివాదాస్పద స్థలంలోకి యంత్రాలు, సిబ్బందితో ప్రవేశించడం పూర్తిగా చట్టవిరుద్ధమని తేల్చిచెప్పింది. ఇదే కేసులో రంగనాథ్ కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారని గతంలోనే హైకోర్టు అభిప్రాయపడిన విషయం తెలిసిందే.

ఈ సందర్భంగా న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. టాటా మోహన్ రావు కేసులో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పును ఉటంకిస్తూ, దేశంలో చట్టబద్ధమైన పాలన మాత్రమే కొనసాగాలని స్పష్టం చేసింది. వ్యక్తుల ఆధిపత్యం పెరగడం ప్రజాస్వామ్యానికి 'మరణశాసనం' వంటిదని హైకోర్టు ఘాటుగా హెచ్చరించింది.



అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం.

జిల్లాలో 63 మంది బాల కార్మికులకు విముక్తి -- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,....

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి ఆగస్టు 01

:బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతో పాటు తప్పిపోయిన, విడిచిపెట్టబడిన చిన్నారులను గుర్తించి వారి కుటుంబాలకు చేర్చే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్--౨×× కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లాలో అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, తెలిపారు.బాలల సంరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి సంవత్సరం రెండు సార్లు ఆపరేషన్ స్మైల్ ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జూలై 1 నుంచి జూలై 31 వరకు జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్--౨×× చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రతి సబ్‌డివిజన్ పరిధిలో ఒక సబ్‌ఇన్‌స్పెక్టర్, ముగ్గురు కానిస్టేబుళ్లు, ఒక మహిళా కానిస్టేబుల్‌తో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థల సహకారంతో హోటళ్లు, పరిశ్రమలు, వ్యాపార సంస్థలు, ఇతర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ తనిఖీల్లో జిల్లా వ్యాప్తంగా 63 మంది బాల కార్మికులను గుర్తించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సి డబ్ల్యూ సి) ఎదుట హాజరుపరిచినట్లు తెలిపారు. అలాగే 18 సంవత్సరాల లోపు పిల్లలతో పనులు చేయిస్తున్న యజమానులపై 26 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, బాలల హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. బాలల హక్కుల పరిరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నా, బాల కార్మికులు ఎక్కడైనా పనిచేస్తున్నా, లేదా తప్పిపోయిన, విడిచిపెట్టబడిన చిన్నారుల సమాచారం తెలిసినా వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ లేదా డయల్--100కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. బాల కార్మికులను పనిలో పెట్టుకునే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆపరేషన్ ముస్కాన్--౨×× విజయవంతం కావడానికి సహకరించిన పోలీసు శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, విద్యా శాఖ వైద్య ఆరోగ్య శాఖ, రెవెన్యూ శాఖ, జిల్లా బాలల సంరక్షణ యూనిట్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, చైల్డ్‌లైన్ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.



ఆగస్టు చివరి వారంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలకు శ్రీకారం

- టెండర్ ప్రక్రియ ప్రారంభం.. నిర్మాణాలకు సిద్ధమైన ప్రభుత్వం
- మరో నాలుగు నియోజకవర్గాల్లో స్థలాల గుర్తింపు పూర్తి
- ఆధార్ ఒక్కటే కాదు.. నివాస ధృవీకరణకు పలు పత్రాలు చెల్లుబాటు
- ఇల్లు రాకపోతే ?10 వేల ఈఎండీ వంద శాతం తిరిగి చెల్లింపు
- దరఖాస్తులకు ఆగస్టు 10 చివరి తేదీ
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి....

హైదరాబాద్: (మణి సాక్షి) న్యూస్ ఆగస్టు 01:



హైదరాబాద్: (మణి సాక్షి) న్యూస్ ఆగస్టు 01:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ టవర్స్ పథకం కింద తొలి విడత గృహ నిర్మాణ పనులను ఆగస్టు చివరి వారంలో ప్రారంభించనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార ఉ పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.శుక్రవారం సచివాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన మంత్రి ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి సంబంధించిన టెండర్ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, అది పూర్తికాగానే పనులు ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు.

హైదరాబాద్ నగరంలోని క్యూర్ పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ప్రయోగాత్మకంగా తొలి విడతలో 16 నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 500 చొప్పున మొత్తం 8 వేల ఇళ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే ఈ 16 నియోజకవర్గాలతో పాటు మరో నాలుగు నియోజకవర్గాల్లో కూడా స్థలాల గుర్తింపు పూర్తయిందని, దశలవారీగా మొత్తం లక్ష ఇళ్ల నిర్మాణాన్ని విస్తరిస్తామని చెప్పారు.

పేద కుటుంబాలు కూడా హైదరాబాద్‌లోని అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో గౌరవప్రదమైన జీవితం గడపాలన్నదే ప్రభుత్వ సంకల్పమని మంత్రి స్పష్టం చేశారు. ఈ లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వస్తే కొన్ని రాజకీయ పార్టీలు దుష్ప్రచారం చేసినప్పటికీ ప్రజలు వాటిని నమ్మలేదని, ప్రస్తుతం భారీగా వస్తున్న దరఖాస్తులే ఇందిరమ్మ టవర్స్‌పై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని అన్నారు.ప్రభుత్వానికి చెందిన వందల కోట్ల రూపాయల విలువైన భూముల్లో టవర్స్ నిర్మించి, ప్రతి లబ్ధిదారునికి 20 నుంచి 22 గజాల అన్‌డివైడెడ్ షేర్‌ను ఉచితంగా వారి పేరుమీద రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. భూమి విలువతో కలిపి ఒక్కో ఫ్లాట్ మార్కెట్ విలువ రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉంటుందని చెప్పారు. ఫలక్‌నుమా ప్యాలెస్ సమీపంలో కూడా ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు.పేదల జీవనోపాధికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకుని ఇళ్ల కేటాయింపు, నిర్మాణం చేపడుతున్నామని, అందువల్ల ఏ నియోజకవర్గానికి చెందిన వారు ఆ నియోజకవర్గంలోనే దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సూచించారు.దరఖాస్తుదారులు నివాస ధృవీకరణ కోసం ఆధార్ కార్డు మాత్రమే కాకుండా ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంక్ పాస్‌బుక్ వంటి పత్రాలను కూడా సమర్పించవచ్చని మంత్రి తెలిపారు. దీంతో ప్రజలు అనవసర ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.దరఖాస్తుల గడువును ఎట్టి పరిస్థితుల్లోనూ పొడిగించే ఆలోచన లేదని, ఆగస్టు 10లోపు తప్పనిసరిగా దరఖాస్తులు పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు.ఇంటి కోసం చెల్లించే రూ.10 వేల ఈఎండీ విషయంలో ఎలాంటి అపోహలకు గురికావద్దని, అర్హత లభించని వారికి వంద శాతం మొత్తం తిరిగి చెల్లిస్తామని మరోసారి స్పష్టం చేశారు. యూపీఐ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా ఈఎండీ చెల్లిస్తే, అదే బ్యాంకు ఖాతాకు నేరుగా రీఫండ్ జమ అవుతుందని స్పష్టం చేశారు.ఈ ప్రభుత్వం ప్రజా ప్రయోజనాల విషయంలో పారదర్శకత, బాధ్యతతో ముందుకు సాగుతుందని, ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజలకు మేలు జరిగేలా, దీర్ఘకాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని అమలు చేస్తోందన్నారు. ఎవరి పట్ల కక్షపూరిత వైఖరి లేకుండా, సామాన్య ప్రజలు హర్షించే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలనే ప్రభుత్వం చేపడుతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

గోదావరి వరద ఉద్ధృతి ముందస్తు చర్యలకు మంత్రి పొంగులేటి ఆదేశంగోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయండి

- ఖమ్మం కలెక్టర్‌కు మంత్రి పొంగులేటి ఆదేశాలు.....

హైదరాబాద్:- (మణి సాక్షి) న్యూస్ ఆగస్టు 01:

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో భద్రాచలం వద్ద గోదావరి నదికి వరద ఉద్ధృతి పెరుగుతున్న నేపథ్యంలో, గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజల భద్రతకు ఎలాంటి లోటు లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార ఉ పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రి శుక్రవారం సాయింత్రం ఖమ్మం జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకరతో టెలిఫోన్‌లో మాట్లాడి, గోదావరి వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం వేగంగా పెరుగుతున్న దృష్ట్యా నదీ పరివాహక ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. అలాగే ప్రజా ప్రతినిధులను కూడా భాగస్వాములుగా చేయాలని సూచించారు.ప్రజల ప్రాణ భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని, అవసరమైతే వరద ముప్పు ఉన్న గ్రామాల ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని మంత్రి ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, ఆహారం, వైద్య సేవలు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా యంత్రాంగం, రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక, ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తూ, ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించకుండా అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు.జలాశయాలకు భారీగా వరద నీరు చేరుతున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు ప్రాజెక్టుల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, దిగువ ప్రాంత ప్రజలకు ముందస్తు సమాచారం అందిస్తూ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు.గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని, వదంతులను నమ్మకుండా అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు భద్రాచలం వద్ద గోదావరి నది ఉగ్రరూపం దాల్చినందున మూడవ ప్రమాదహెచ్చరిక జారీ చేశామని, ఎగువ నుంచి వచ్చి చేరుతున్న భారీ వరదతో నీటి మట్టం మధ్యాహ్నానికి ఏకంగా 48 అడుగులకు చేరుకుందని ఈ సందర్భంగా కలెక్టర్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. 11,44,507 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నామని చెప్పారు.



జెన్ జీ, ఇంజనీరింగ్ విద్యార్థులను అవమానిస్తారా?: రేవంత్ రెడ్డిపై కిషన్ రెడ్డి ఫైర్

ఉపాధ్యాయుల సమావేశంలో విద్యార్థులను రేవంత్ అవమానించారన్న కిషన్ రెడ్డి
విద్యార్థులను క్రిమినల్స్‌తో పోల్చడం సరికాదని వ్యాఖ్య
విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాలని హితవు

ఇటీవల ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులపై చేసిన వ్యాఖ్యలను కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇంజనీరింగ్ విద్యార్థులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవమానించారని మండిపడ్డారు. ఇది సరైన పద్ధతి కాదని... యువతను 'క్రిమినల్ వేస్ట్' అని సంబోధించడం అత్యంత బాధాకరమని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారనే అక్కసుతోనే రేవంత్ రెడ్డి ఇలాంటి వ్యాఖ్యలకు దిగారని ఆయన ఆరోపించారు.దేశ నిర్మాణంలో ఇంజనీర్లు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని కిషన్ రెడ్డి చెప్పారు. విద్యార్థులను క్రిమినల్స్‌తో పోల్చడం సిగ్గుచేటని మండిపడ్డారు. జెన్ జీ ఆకాంక్షలకు, భావాలకు వ్యతిరేకంగా పాలకులు వెళ్లడం సరికాదని హితవు పలికారు. రేవంత్ రెడ్డి విద్యార్థులపై నిందలు వేయడం మాని, రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు అవసరమైన విద్యా సంస్కరణలపై దృష్టి పెట్టాలని సూచించారు.

